# మళ్ళీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది

## - బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు



పాలేరు, ఆగస్టు 11(తీన్మార్ న్యూస్): ప్రధానమంత్రి రాష్ట్రంలో ఇవ్వని పెన్షన్లు తెలంగాణలో ఇస్తున్నాం అని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలంలోని ముత్యాల గూడెం ఎంపీటీసీ భర్త ఊడుగు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో ఉండగా ఆయన పరామర్శించిన ఎమ్మెల్సీ తాతా మధు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్టాల్లో 24 గంటలు కరెంటు ఇస్తున్నారా? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం అందుతుందన్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు.ఎవరెన్ని కలలు కన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం అన్నారు. 80 సిట్లకు తగ్గకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాడబోతుంద జోస్యం చెప్పారు.పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఏదోఒక సందర్భంలో ప్రతి గ్రామానికి అనేక సార్లు వెళ్లిన నాయకుడు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అని అన్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరితో మాట్లాడి, వారికి ఉన్న సమస్యను పరిష్కరిస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని మళ్లీ గెలిపించుకుంటే మీ అందరికీ మంచి జరుగుతుందన్నారు. గ్రామంలో ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూరాజకీయాల కు అతీతంగా, కలిసిమెలిసి ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో ఎవరికి నచ్చిన అభ్యర్థికి వారు ఓటు ఓటు వేసుకోవచ్చు అన్నారు.ప్రజలకు ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకురండి. బిఆర్ఎస్ పార్టీ అందరికీ అండగా ఉంటుందన్నారు. ఈ ఎన్నికల సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మల్లీడు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో

# ఉచిత కంటి వైద్య శిబిరం





భువనగిరి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11(తీన్మార్ న్యూస్): భువనగిరి మండలం, అనంతారం గ్రామం లోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ పిన్నపురెడ్డి సుమంత్ రెడ్డి ( డాక్టర్ సుమంత్ కంటి ఆసుపత్రి, భువనగిరి), సౌజన్యంతో121 మంది విద్యార్థినీ విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు.

ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు పక్కిరు కొండల్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి పట్టణ, మండలంలో సుమారుగా 52 ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్ష చేసి అవసరమగువారికి కంటి అద్దాలు అందజేస్తామని తెలిపినారు, ఇప్పటివరకు ఐదు పాఠశాలలు పూర్తి చేయడం జరిగిందని, ఈరోజు పరీక్ష చేసిన వారిలో దృష్టి లోపం ఉన్న సుమారుగా 11మంది విద్యార్థిని విద్యార్థులకు కంటి అద్దాలు, సద్ది వెంకట్ రెడ్డి హోటల్ వివేరా భువనగిరి, నార్కెట్ పల్లి వారి సహకారంతో అందజేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపల్ల బుచ్చి రెడ్డి, చైర్మన్, న్యూ క్లబ్స్ డెవలప్మెంట్ జోన్ 2, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి చైర్మన్, రోటరీ ఫౌండేషన్ జోన్-2, పకీరు కొండల్ రెడ్డి అధ్యక్షులు, ఎండి అనీఫ్ మెహమాన్ మెహమాన్ కార్యదర్శి, సభ్యులు ఎస్పీ ఉపేందర్ రావు, ప్రధానోపాధ్యాయులు విజయ, ఉపాధ్యాయ బృందం, సుమంత్, హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వనపర్తి జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

## - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

## - చెత్త సేకరణ చేసి వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచు కోవాలి

## - అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు





వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11(తీన్మార్ న్యూస్): స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వనపర్తి జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాటు పై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అగుచున్న సందర్భంలో వచ్చిన ఈ వేడుకలను ఆగస్టు 15 నాడు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమంలో ఎలాంటి అవాంతరాలు కలుగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను సూచించారు. ప్రభుత్వ పథకాల పై అవగాహన కలిగించే విధంగా స్టాల్స్ లో ప్రదర్శనలు ఆకర్షణీయంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. స్టాల్స్ పర్యవేక్షణ బాధ్యతలు వనపర్తి ఆర్డీఓకు అప్పగించారు. జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులపై ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ, లీడ్ డిస్టిక్ మేనేజర్ లను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాల పర్యవేక్షణ బాధ్యత జిల్లా విద్యాధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి ఒక కమిటీగా వ్యవహరించి పర్యవేక్షించాలని కళాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని బాధ్యతలు అప్పగించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులను, చూడాలని అధికారుల ను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ఎస్. తిరుపతిరావు, ఆర్డిఓ పద్మావతి, డిఎస్పి ఆనంద్ రెడ్డి తోపాటు డిఆర్డిఓ, డిపిఓ, వ్యవసాయ శాఖ, ఫైర్ స్టేషన్, సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా వైద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీలో ప్రతి రోజూ ఇంటింటి నుండి చెత్త సేకరణ చేసి వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ యస్.తిరుపతి రావు సూచించారు. జూనియర్ పంచాయతీ సెక్రటరీలను క్రమబద్ధికరించడం లో భాగంగా శుక్రవారం పెద్ద మందడి మండలంలోని బలిజేపల్లి, ఉండాయి తాండా, చిన్న మందడి, వీరాయిపల్లి, బగ్గపల్లి గ్రామాలను సందర్శించి పంచాయతీ సెక్రటరీల పని తీరును పరిశీలించారు. గ్రామ పంచాయతీ టాక్స్ వసూలు, జనన మరణాలు రికార్డులు, గ్రీన్ బడ్జెట్, హరిత హారం, పారిశుధ్యం పనులను పరిశీలించారు. అదేవిధంగా వైకుంఠ ధామంలో కల్పించిన ఏర్పాట్లు, నర్సరీలు, సెగ్రిగేషన్ షెడ్ లను తనిఖీ చేశారు. బుగ్గపల్లి లో మిషన్ భగీరథ ట్రీట్మెంట్ ప్లాంటును ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిపిఒ సురేష్ కుమార్, సర్పంచ్ లు, ఎంపిడిఓ లు, ఎంపిలు, తదితరులు అదనపు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## పాఠశాల స్థలాన్ని అక్రమంగా

# కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## - మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ డిమాండ్





తుర్కపల్లి, ఆగస్టు 11(తీన్మార్ న్యూస్): మండలంలోని దత్తాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన క్రీడా స్థలాన్ని అక్రమంగా ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో దత్తాయపల్లి పాఠశాలకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఎంతో పేరు ప్రఖ్యాతులు గడించిందని గుర్తు చేశారు. ఈ పాఠశాలను జపాన్ ఫీకో బృందం నిర్మాణం చేసి నట్లు తెలిపారు ప్రముఖ రాజకీయ నాయకులు సినీ నటులు పాఠశాల అభివృద్ధితో పాటు పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి విద్యను ప్రోత్సహించారని అన్నారు. అలాంటి పాఠశాలకు చెందిన స్థలాన్ని అక్రమంగా కబ్జాకు గురిచేయడం అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పెరిగిన భూముల ధరలను దృష్టిలో పెట్టుకొని కొంతమంది అక్రమార్కులు పాఠశాలకు సంబంధించిన సర్వేనెంబర్ 77 లో 1.20 ఎకరాల స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకోవడం వలన పాఠశాలలో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. వెంటనే పాఠశాలకు చెందిన భూమిని అక్రమంగా ఆక్రమించిన అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకుని పాఠశాల భూమిని రక్షించాలని డిమాండ్ చేశారు. లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోతిరాం తండా సర్పంచ్ బానోత్ బిచ్చు నాయక్, ముల్కలపల్లి ఎంపిటిసి సభ్యులు దీరావత్ ప్రతిభా రాజేష్ నాయక్, సేవాధ దల్ మండల అధ్యక్షుడు తలారి అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డమీది యాదగిరి, కోట సురేష్, భూక్యా రమేష్ నాయక్, కొండా హరినాథ్, సోషల్ మీడియా కన్వీనర్ ధగడ్ రమేష్, నాయకులు బానోత్ వాలు నాయక్, మౌర్య నాయక్, యాదగిరి, కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జగదీష్ రెడ్డితోనే అభివృద్ధి

## *- ఆదరించండి అందరం ఆనందంగా ఉంటాం*

## *- రోజులో 20 గంటలు ప్రజల కోసం కష్టపడే నాయకుడు మంత్రి జగదీష్ రెడ్డి*

## *- 9,8 వార్డులో కోలాటం మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఫౌండేషన్ చైర్మన్ గుంటకండ్ల సునీత జగదీష్ రెడ్డి*





సూర్యాపేట టౌన్, ఆగస్టు 11(తీన్మార్ న్యూస్): ఒక రోజులో 20 గంటలు ప్రజల కోసం కష్టపడే నాయకుడు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి అని ఎస్ ఫౌండేషన్ చైర్మన్ గుంటకండ్ల సునీత జగదీష్ రెడ్డి అన్నారు.

గురువారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 9 మరియు 8 వార్డులో జగదీష్ అన్న కప్2023 కోలాటం మహిళలకు చీరలు పంపిణీ చేసి మాట్లాడారు. 2014లో తాము ప్రజల వద్దకు వస్తే సమస్యలు చెప్పారని నేడు మంత్రి జగదీశ్ రెడ్డి చేసిన అభివృద్ధి గురించి చెబుతుంటే ఆనందంగా ఉందన్నారు. 2014లో సూర్యాపేట పట్టనం ఇప్పుడు ఉన్న సూర్యాపేట జిల్లా కేంద్రం రూపురేఖలు మార్చిన ఘనత మంత్రి జగదీష్ రెడ్డిదే అన్నారు. ముఖ్యంగా హరితహారంలో మొక్కలను బాగా పెంచి సూర్యాపేట జిల్లాలో అటవీశాతాన్ని పెంచడం అభినందనీయమన్నారు. సూర్యాపేట జిల్లాలో ఇంతటి అభివృద్ధి మంత్రి జగదీష్ రెడ్డి నాయకత్వంలోనే జరిగిందన్నారు. ప్రతినిత్యం ప్రజల కోసం వారి సంక్షేమం కోసం ఆలోచించే రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిని ప్రజలంతా ఆదరించాలని అప్పుడే మనమంతా ఆనందంగా ఉంటామని ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేసుకుంటామని అన్నారు. సూర్యాపేట పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు ఏం కావాలో తెలుసుకొని ప్రజల గురించి ఆలోచించే మంత్రి జగదీష్ రెడ్డి సూర్యాపేట ప్రజల అదృష్టం అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంగా మార్చి పాలన దగ్గర చేయడంతో పాటు రెండు మినీ ట్యాంక్ బండ్లు, మెడికల్ కళాశాల,

21 స్మశానవాటికలు మహాప్రస్థానం, మూసి మురికి నీటి నుంచి విముక్తి కల్పించి ప్రతి ఇంటికి కృష్ణా జలాలు అభివృద్ధి చేసిన ఘనత మంత్రి జగదీశ్ రెడ్డి కే దక్కుతుందన్నారు. అంతేకాకుండా సీఎంఆర్ఎఫ్ తో వైద్య సదుపాయానికి, నిరుపేదల విదేశీ విద్యకు ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న మంత్రి జగదీష్ రెడ్డిని మరోసారి గెలిపించి హ్యాట్రిక్ విజయం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కడారి సతీష్ యాదవ్, గంగ లింగారెడ్డి, మచ్చ రాము, బొడ్డు దుర్గయ్య, బండమీది రజిత, రజిని పందిరి సువర్ణ, అనుములపురి వినయ్, నవీన్, మహిళ నాయకురాలు కరుణశ్రీ, అంజమ్మ, విజయ, మహేశ్వరి, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో సూర్యాపేట పట్టణం





సూర్యాపేట టౌన్, ఆగస్టు 11(తీన్మార్ న్యూస్): సూర్యాపేట శాసన సభ్యులుగా గుంటకండ్ల జగదీష్ రెడ్డి గెలిచిన తరువాత 2014 నుండి సూర్యాపేట పట్టణం అభివృద్ధి పదంలో పయనిస్తుందని మంత్రి జగదీష్ రెడ్డి సతీమణి, ఎస్ ఫౌండేషన్ చైర్మన్ గుంటకండ్ల సునీత జగదీష్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం 44 వ వార్డులో వార్డు అధ్యక్షులు చల్లా లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన కోలాటం ఆడిన మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డులో పెద్దఎత్తున మొక్కలు నాటినట్లు చెప్పారు. సూర్యాపేట పట్టణంలో మెడికల్ కాలేజ్, మినీ ట్యాంక్ బండ్, మోడల్ మార్కెట్ నిర్మాణం జరిగిందని అన్నారు. సద్దల చెరువు లో ఏర్పాటు చేసిన బోటింగ్ లో పిల్లలు, పెద్దలు పాల్గొనాలని అన్నారు. ఇటీవల జరిగిన జగదీషన్న కప్ క్రీడా పోటీలలో పట్టణంలోని మహిళలు ప్రతి వార్డు నుండి పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మంత్రి జగదీష్ రెడ్డి కి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి సూర్యాపేట శాసనసభ్యులుగా మూడవసారి మంత్రి జగదీష్ రెడ్డి ని గెలిపించి, జరుగుతున్న అభివృద్ధిని కొనసాగించడానికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, 44 వ వార్డు అధ్యక్షులు చల్లా లక్ష్మీకాంత్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బండారు రాజా, చల్లా లక్ష్మి ప్రసాద్, సయ్యద్ సలీం, ఉద్దం రెడ్డి, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





ములుగు, ఆగస్టు 11 (తీన్మార్ న్యూస్): ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెక్టోరల్ జోనల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ఇలా త్రిపాఠి, ఐటీడిఏ పీఓ అంకిత్, ఎస్ పి గౌస్ ఆలంలతోకలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు నియోజకవర్గం పరిధిలో ఉన్న 303 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికల విధులు పర్యవేక్షణకు 37రూట్లలో 25 సెక్టార్ అధికారులను నియమించామని, వీరికి అదనంగా మరో 5 సెక్టార్ అధికారులను రిజర్వ్ కింద ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం నిబంధనలు పాటిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని, వీటిలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ నిర్వహణకు ముందు సెక్టార్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల రూట్ మ్యాప్ పరిశీలించాలని, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పన పరిశీలించాలని, నూతన పోలింగ్ కేంద్రాలపై విస్తృత ప్రచారం కల్పించాలని, పోలింగ్ కేంద్రాలకు రెండు వందల మీటర్ల పరిధిలో పార్టీ ఆఫీసులు లేకుండా పరిశీలించాలని, అనుమతి లేని ప్రచార వాహనాలు, ప్రభుత్వ భవనాలు ఉద్యోగుల వాహనాల వినియోగం, ఎంసిసి నిబంధన ఉల్లంఘన పై నిఘా ఉంచాలని, వ్యక్తిగతంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించకుండా రూట్ మ్యాప్ ఫైనల్ చేయవద్దని, రిపోర్ట్ చేయడం మర్చిపోవద్దని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కు ముందు నిర్వహించే ఓటరు సవరణ షెడ్యూల్ పై ప్రస్తుత ప్రచారం నిర్వహించాలని, అధికారి వద్ద ఉన్న ఓటర్ జాబితాలో పేర్లు చూసుకునే విధంగా ఓటర్లకు సమాచారం అందించాలని, ఈవిఎం వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలని, పోలింగ్కు ఐదు రోజుల ముందు ఓటరు స్లిప్పుల పంపిణీ జరిగేలా బూత్ స్థాయి అధికారులను పర్యవేక్షించాలని, ఏ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తులు స్వతంత్ర అభ్యర్థులతో ఎటువంటి సంబంధాలు పెట్టుకోవద్దని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ నాడు రిజర్ ఈవీఎం యంత్రాలు, ఎక్స్ట్రా పవర్ బ్యాక్ లు సేకరించాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన భద్రత ఉండేలా చూసుకోవాలని, పోలింగ్ సిబ్బందికి చివరి నిమిషంలో వచ్చే సందేహాలను నివృత్తి చేయాలని,

పోలింగ్ బూత్ వద్ద ఓటరు సహాయ కేంద్రాల ఏర్పాటు పరిశీలించాలని కంట్రోల్ రూమ్ పంపాలని తెలిపారు. సెక్టర్ అధికారులు ప్రైవేట్ వాహనాలు వినియోగించవద్దని, అదనపు ఈవీఎం యంత్రాలను స్టిక్కర్లు లేకుండా పెట్టుకోవద్దని మీడియాతో అభ్యర్థులతో రాజకీయ పార్టీలతో సంప్రదించవద్దని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలు ప్రకారం ఎన్నికలను ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని, ఎన్నికలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలి, ఒకటికి రెండుసార్లు విషయాలు తెలుసుకొని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు.

### మండల ముఖ్య నాయకుల సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే సీతక్క

# ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచనలు

ఏటూరునాగారం, ఆగస్టు 11 (తీన్మార్ న్యూస్): ఏటూరునాగారం మండల ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క శుక్రవారం హాజరయ్యారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య ఆధ్వర్యంలో నిర్వాహించిన మండల ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ ప్రజలకు ఎప్పటికప్పుడు నాయకులంతా అందుబాటులో ఉంటూ సమన్వయముతో పని చేయాలనీ సూచించారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రతి ఒక్కరూ కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసెంబ్లీ కోర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న ,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్,జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేంద్రబాబు, ఆర్టిఐ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు,జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్ ఖాన్,బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల ఉపాధ్యక్షులు ఎండి రియాజ్, అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డోంగిరి మధుబాబు-ఎండీ లాల్ మహ్మద్, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్, వర్కింగ్ టౌన్ అధ్యక్షులు సరికొప్పుల శ్రీనివాస్,మహిళా మండల అధ్యక్షురాలు ఉపసర్పంచ్ కర్ల అరుణ, జిల్లా మహిళా నాయకురాలు కట్కూరి రాధిక, జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సోదారి రామయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్, మండల అధ్యక్షుడుమైల జయరాం రెడ్డి, కన్నాయిగూడెం మండల అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా, గోవిందరావుపేట మండల అధ్యక్షులు వెంకట కృష్ణ, కన్నాయిగూడెం మండల ఇంచార్జి జాడి రాంబాబు, వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు అబ్బురమేష్,



మండల బిసి సెల్ అధ్యక్షులు కటకం మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బోట బిక్షపతి, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం, పిఏసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి,దేవులపల్లి విజయ్ కుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు కుదురుపాక శ్రీనివాస్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్ కుమార్ (సర్పంచ్ )మండల మైనారిటీ అధ్యక్షులు సిరాజ్, చింత రమేష్ సుమలత (సర్పంచ్ ), పలక చినన్న (సర్పంచ్ ),టౌన్ ప్రధాన కార్యదర్శి గుండెల శ్రీనివాస్,మండల యూత్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్, టౌన్ యూత్ అధ్యక్షులు బందారు లక్కీ, జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి గద్దల నవీన్, ఈసం జనార్దన్, సీనియర్ నాయకులు సాధనపెల్లి లక్ష్మయ్య,తాళ్లపెల్లి నరేందర్, టౌన్ ఉపాధ్యక్షులు మామిడి రాంబాబు, మండల సహాయ కార్యదర్శి ముమ్మనేని రమేష్, సునార్కని శ్రీనివాస్, వెలగందుల మాధవ్, జయబాబు, సయ్యద్ యాఖుబ్ పాషా, సోనప కిరణ్, వలస తిరుపతి, గద్దం మహేష్, నేగారికంటి ముతేష్, తూర్పటి కుమారస్వామి, ముద్రబోయిన రఘు, కంభం రాజేష్, జర్పుల అమృత, నాగమణి, గికూరు భాగ్య,వార్డ్ సభ్యులు పడిదల హనుమంతు, కొండగొర్ల నర్సింహులు, చిక్కుల మానస, డోంగిరి ప్రకాష్, వావిలాల పెద్ద ఎల్లయ్య, యూత్ నాయకులు ముస్తఫా, నాగవత్ కిరణ్, గాయాజ్, లక్ష్మణ్, నూతి లక్ష్మణ్, కర్ల తరుణ్, పెద్ది రాజబాబు, సర్వ సాయి, సాంబ, మనోహర్, జగన్, ఖుషి కుమార్, ఖయ్యూమ్, తోట ప్రశాంత్, శ్రవణ్, రమేష్, సునీల్, వంశీ, సాయిరాం, సంపత్, గణేష్, జగన్, సద్దాం, దావుద్ భాయి, ఫారూక్, తాగూర్, రోహీర్ గ్రామ అధ్యక్షులు కావిరి మొండయ్య, సోదారి పోషయ్య, జిమిడా కళ్యాణ్, జిమిడా రవి, సాయిని ప్రవీణ్, దుర్గం అర్జున్, చామర్తి మనోజ్ కుమార్, పడిదాల లక్ష్మీనారాయణ, కొండాయి గ్రామ ఉపాధ్యక్షులు పరికి నర్సింహారావు, కొండాయి మహేష్, పరికి ప్రసాద్, పరికి బిక్షపతి, తిప్పనాపెల్లి రవీందర్, మందపెల్లి నవీన్, కొగిల రాజు, ఆలం నాగార్జున్,పాగ నాగరాజు, ఇర్సవడ్ల కిరణ్,గికూరు భాగ్య,సొలం సురేష్, పడిదాల సారయ్య, శంకరాజుపల్లి గ్రామ అధ్యక్షులు కొండగొర్ల శ్రీనివాస్, కుక్కల రాములు, కొండగొర్ల మోహన్, కొండగొర్ల రాజేష్ ,మౌలాన,బూర చేరాలు, మహేందర్, తొలెం అర్జున్, కుమ్మరి నర్సింహులు, కుమ్మరి సతీష్, కొండగొర్ల నర్సింహారావు, గోగు నాగరాజు, వాసం రాంబాబు, వేమూనూరి చంటి, సుడిద బక్కయ్య, మాదరి రమేష్, వావిలాల సుదర్శన్, కోమిరే రామయ్య, పెద్దల పుల్లయ్య, దుర్గంశేఖర్, ప్రధాన కార్యదర్శి కారు పోతుల నరసయ్య గౌడ్, అయ్యోరి యానయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ,ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఆకు పవన్, తూడి భగవాన్ రెడ్డి, దామెర సారన్న, తాలూక సంపత్, వర్కింగ్ ప్రెసిడెంట్లు నర్రా కిషోర్, చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, ఇస్సార్ ఖాన్, యూత్ అధ్యక్షులు మురుక్కుంట్ల నరేందర్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సీతక్క



ములుగు, ఆగస్టు 11 (తీన్మార్ న్యూస్) : ములుగు మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన ఏర్రం రామకృష్ణ రెడ్డి అనే రైతు అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొని మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క నివాళులర్పించారు. ములుగు మండలంలోని శ్రీ నగర్ గ్రామానికి చెందిన కరెంట్ హెల్పర్ తోట కృష్ణ విద్యుత్తు షాక్ తో మరణించగా వారి కుటుంబాన్ని మరియు ములుగు మండలం మల్లం పల్లి గ్రామానికి చెందిన సయ్యద్ రేష్మ మరణించగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే సీతక్క శుక్రవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా మండల నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల జిల్లా మండల నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

### రెండు చెక్ డ్యాములు,పలు కుల సంఘాల

# కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం నిధులు మంజూరు

**- ఆలేరు ఎమ్మెల్యే%డ%ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారికి ధన్యవాదాలు- మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్**

ఆత్మకూరు(యం), ఆగస్టు 11(తీన్మార్ న్యూస్): మండలంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ మన ఆత్మకూరు(యం) మండలానికి ఆలేరు ఎమ్మెల్యే%డ%ప్రభుత్వ విప్ గొంగిడి మహేందర్ రెడ్డి బిక్కేరు వాగు పరివాహక ప్రాంతాల్లో భూగర్భ జలాల అభివృద్ధి పరిచి రైతులకు మేలు జరిగేలా చూడటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగా రెండు చెక్ డ్యామ్ లు మంజూరు చేయడం జరిగిందని, అంతేకాకుండా పలు గ్రామాల్లో బీసీ కమ్యూనిటి హాల్స్ నిర్మాణం కోసం సిడిపి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

నిధులు మంజూరు వివరాలు

1.ఆత్మకూరు గ్రామంలో బిక్కేరు వాగు పైన డ్యామ్ నిర్మాణం కోసం 4 కోట్ల 61 లక్షలు,

2.ఉప్పలపహాడ్ గ్రామంలో బిక్కేరు వాగు పైన చెక్ డ్యామ్ నిర్మాణం కోసం 4 కోట్ల 68 లక్షలు,

3.ఆత్మకూరు పట్టణంలో నాయి బ్రాహ్మణుల మండల కార్యాలయ నిర్మాణం కోసం 5 లక్షలు,

4.రాఘవపురం లో యాదవ కమ్యూనిటి హాల్ కోసం ప్రహారి గోడ నిర్మాణం కోసం 2 లక్షలు,

5.పల్లెపహాడ్ లో బీసీ కమ్యూనిటి బిల్డింగ్ కోసం 4 లక్షలు,

6.రజక సంఘం భవనం మిగులు నిర్మాణం కోసం 3 లక్షలు,

7.ఆత్మకూరు ప్రాథమిక హెల్త్ సెంటర్ 1 లక్ష రూపాయలు,



మంజూరు చేయడం జరిగింది. ఆత్మకూరు(యం) మండలం లోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినందుకు ఆత్మకూరు (యం) మండల ప్రజల తరపున, రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని తెలిపారు. ఈకార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కోర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా నాయకులు ప్రతికంతం పూర్ణచందర్ రాజ్, జిల్లా ఎస్సి ,ఎస్టీ సబ్ కమిటీ మెంబర్ కాలే మల్లేష్, పట్టణ అధ్యక్షులు కోరే వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు తవిటి వెంకటేశ్వర్లు, మహిళ అధ్యక్షా కార్యదర్శులు సొలిపురం అరుణ, తవిటి లక్ష్మీ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండీ.అజ్జిముద్దీన్, నాయిని బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు శ్రీహరి, సత్తయ్య, బలరాం, వెంకటయ్య రజక సంఘం నాయకులుఎలెందర్, ఉప్పలయ్య, ప్రశాంత్, యాదయ్య పార్టీ నాయకులు అలెటి నర్సింహ, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మధు గౌడ్ జన్మదిన వేడుకలు



రాజపేట, ఆగస్టు 11(తీన్మార్ న్యూస్): మండలంలోని చల్లూరు గ్రామంలో బండపల్లి మధు గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగు రాజిరెడ్డి, బొంత సుధాకర్, శ్యామల రమేష్, గుంటి కిష్టయ్య, కోల ఉపేందర్ గౌడ్, బొంత శేఖర్, మీసా కృష్ణ, మీసా మల్లేశం, గ్యార మధు, నంగునూరు మణి, శివ, సాయి, లక్కీ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశానుసారం**

మోటకొండూరు, ఆగస్టు 11(తీన్మార్ న్యూస్): మండల కేంద్రానికి చెందిన పోతుగంటి నర్సమ్మ కు రూ.22500/- రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను మోటకొండూర్ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, టౌన్ అధ్యక్షులు భూమండ్ల సుధీర్, రావణ నర్సింగరావు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ డైరెక్టర్ అనంతల జంగారెడ్డి, బాల్ద సిద్దులు, భూమండ్ల బీరయ్య, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# మెకిన్సీలో 2 వేల మందికి ఉద్వాసన

వాషింగ్టన్ : ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల తొలగింపు కార్యక్రమం కొనసాగుతోంది. కంపెనీలకు ఉద్యోగుల తొలగింపుపై కన్సెల్టెన్సీ సేవలు అందించే సంస్థ మెకిన్సీ అండ్ కంపెనీ కూడా సిబ్బందిని తగ్గించుకునే పనిలో పడింది. 2000 మందినికి ఉద్వాసన పలికేందుకు మెకిన్సీ ప్లాన్ సిద్ధం చేసింది. కంపెనీ క్లయింట్లతో నేరుగా సంబంధం ఉండని సహాయక సిబ్బందిని తొలగించాలని మెకిన్సీ అండ్ కంపెనీ ఉందని ఒక ఉన్నతోద్యోగి తెలిపారు. గత దశాబ్ద కాలంలో కంపెనీలో ఉద్యోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆర్థికంగా అనిశ్చితి పరిస్థితులు కొనసాగుతుననందున సిబ్బందిని పునర్వ్యవస్థీకరించాలని భావిస్తోంది. రానున్న రెండుమూడు వారాల్లో తొలగింపు ప్రణాళికను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. 2012లో మెకిన్సీలో 17,000 మంది ఉద్యోగులు ఉండేవారు. ఐదేళ్ల క్రితం నాటికి ఈ సంఖ్య 28,000కు చేరింది. ఇప్పుడు 45 వేల మంది ఉన్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. క్లయింట్లతో నేరుగా పని చేసే నిపుణుల నియామకాలు మాత్రం




కొనసాగుతాయని మెకిన్సీ వర్గాలు తె లి పాయి. 2021లో కంపెనీ ఆదాయం 15 బిలియన్ డాలర్లుగా నమోదైంది. 2022 ఫలితాలు ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఫైనాన్స్ నుంచి టెక్నాలజీ, రిటైల్ వరకు అన్ని రంగాల్లోని కంపెనీలు ఉద్యోగుల సంఖ్యను క్రమంగా తగ్గించుకుంటున్నాయి.

# స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో నూతన జాతీయ విద్యావిధానం రద్దుకై పోరాడుదాం

**-ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ "ఆజాదీ ర్యాలీ"**

**- హక్కులు హరిస్తున్న మోదీ ప్రభుత్వం పై విద్యార్థులు పోరాడాలి**

**- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు**






ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11(తీన్మార్ న్యూస్): 76 వ స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకోబోతున్న వేళ, మోదీ ప్రభుత్వం తీసుకుని వస్తున్న నూతన జాతీయ విద్యా విధానం పై స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో విద్యార్థులు పోరాడాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు అన్నారు. ఖమ్మం నగరంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆజాదీ ర్యాలీ స్థానిక మహిళ కళాశాల నుండి గాంధీ చౌక్ వరకు నిర్వహించి అనంతరం ఉమెన్స్ కళాశాలలో జరిగిన సభలో నాగరాజు మాట్లడారు.ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్ అధ్యక్షత జరిగిన సభలో నాగరాజు మాట్లడుతూ నేడు దేశంలో ఎవరికి స్వేచ్ఛ లేకుండా పోయిందని ఎవరైనా బిజెపి ప్రభుత్వాని ప్రశ్నిస్తే దేశద్రోహం పేరుతో జైళ్ళకు పంపుతున్నారని అన్నారు. విద్యార్థుల ఫీజులు పెంచి యూనివర్శిటీలలో కోర్సులను మూసివేస్తూ నూతన జాతీయ విద్యావిధానం పేరుతో యూనివర్శిటిల ఆటానమీ దెబ్బతీసి ఎన్టీఎ క్రిందకు తెచ్చి విద్యాప్రైవేటీకరణ చేస్తున్నారు. ఎం చదవాలో, యే కోర్సులను ఎంచుకోవాలో ఆరెస్సెస్ నిర్మయించినట్లుగా యూనివర్శిటీల గ్రాంట్స్ కమిషన్ నిర్వీర్యం చేసి హక్కలను తను లాగెసుకుంటుంది. రాజ్యాంగం పై దాడి చేస్తుంది. రాజ్యాంగ హక్కులు లేకుండా చేస్తుంది. మణిపూర్ లాంటి రాష్ట్రాలలో ప్రజల హక్కులను హరిస్తుంది.రాజ్యాంగ హక్కులు కాలరాస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా నూతన విద్యావిధానం తీసుకుని వచ్చింది. సిలబస్ లో మార్పులు, చేసి చరిత్ర వక్రీకరించి, తన భావజాలాన్ని విద్యారంగంలోకి తీసుకుని వస్తున్నారు. విద్యారంగానికి దేశ బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయించడం కావాలనే ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసి ప్రైవేట్, కార్పోరేట్ శక్తులకు విద్యను అందించే కుట్రలు చేస్తుందని అన్నారు. అందుకే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా "రాజ్యాంగాన్ని, చదువులను, దేశాన్ని " రక్షించుకోవడానికి విద్యార్థులు ముందుకు కదలాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ మాట్లడుతూ కేంద్రం ఖమ్మం జిల్లాలో విభజన హామీల మేరకు ఇక్కడ ఉన్నత విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఉపకార వేతనాలు వాటాను కూడా తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఆజాదీ ర్యాలీలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పర్వీన్ సహాయ కార్యదర్శులు బెజవాడ సాయిశేషు, వీరేందర్, సరళ జిల్లా కమిటీ సభ్యులు సంగీత, ఉదయశ్రీ, రాగిణి నవ్య, నాయకులు శరీఫా, స్రవంతి, శ్రావణి, నికిత, తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర వైద్యం... అందని దైన్యం

**- గాలిలో దీపంలా క్షతగాత్రుల ప్రాణం**

బాపట్లురోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందించటానికి జిల్లాలో ఒక్క ట్రామా కేర్ కేంద్రం లేదు. కలెక్టర్ విజయకృష్ణన్ అధ్యక్షతన ఇ టీవల జరిగిన జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశంలో బాపట్ల, అద్దంకిలో ట్రామా కేర్ కేంద్రాలు ఏర్పాటుపై చర్చించారు. జిల్లా నుంచి జాతీయ రహదారులతో పాటు కీలకమైన విజయవాడ- చెన్నై ప్రధాన రైల్వే మార్గం వెళ్తోందని ఏదైనా పెద్ద ప్రమాదం జరిగితే క్షతగాత్రులకు కనీస వైద్యం అందే పరిస్థితి లేదని, 60 కి.మీ. దూరంలోని గుంటూరు, ఒంగోలు ఆసుపత్రులకు తరలించేసరికి ప్రాణనష్టం పెరుగుతుందని డీటీవో చంద్రశేఖరరెడ్డి కమిటీలోని అధికారులకు వివరించారు. కేంద్రం సహకారం తీసుకుని తక్షణమే ట్రామాకేర్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. మేదరమెట్ల వద్ద శనివారం అర్ధరాత్రి జాతీయ రహదారిపై కారును కంటైనర్



ఢీకొని ఐదుగురు మరణించిన నేపథ్యంలో వీటిని అత్యవసరంగా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉంది. జిల్లా వైద్యసేవల పరంగా వెనకబడి ఉంది. జిల్లా నుంచి మూడు జాతీయ రహదారులు, రెండు రాష్ట్ర రహదారులు వెళ్తున్నాయి. రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నా క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందించటానికి ఒక్క ట్రామాకేర్ కేంద్రం లేదు. తీవ్రంగా గాయపడ్డవారికి సకాలంలో వైద్యం అందక ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.

# నిరుపేదలపై అదనపు భారం..

కొల్లిపర:నవరత్నాలు పథకంలో భాగంగా పేదలందరికీ ఇళ్ల పథకానికి అత్యంత తక్కువ ధరకు నిర్మాణ సామగ్రి ఇనుము (స్టీల్), సిమెంట్, ఇసుక తదితరాలను ప్రభుత్వం అందించాల్సి ఉంది. కానీ అధికారులు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. బహిరంగ మార్కెట్లోని ధరలకు, లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేస్తున్న ధరల మధ్య వ్యత్యాసమే ఇందుకు తార్కణంగా నిలుస్తోంది. ప్రభుత్వం లబ్ధిదారులకు రెండు విడతలుగా ఇనుము అందజేస్తోంది. బేస్మెంట్ దశకు 342 కిలోలు (45 చువ్వలు), స్లాబ్కు 142 కిలోల ఇనుప చువ్వలను లబ్ధిదారులకు అందజేశారు. రెండు సార్లు కలిసి వారికి 484 కిలోల ఇనుము అందించారు.



